క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పల్లె సత్య నారాయణగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇతరపార్టీల నుంచి కాంగ్రెస్‌లో 10 కుటుంబాలు చేరాయి. పార్టీలో చేరిన వారిలో బిజిలి సత్తయ్య, దశరథ, క్రిష్టయ్య, మొగిలి రాములు, కోటేష్, రవిలున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జెడ్పీఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణిఏవీరెడ్డి, ధర్మారెడ్డి, గనపురం శంకర్, వెంకటయ్య, లింగయ్య, గోపాల్, శాయిలు, ఎల్లమ్మ పాల్గొన్నారు.

నేడు ఓటు హక్కుపై అవగాహన సదస్సు

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తొలిసారి ఓటు వినియోగించుకోనున్న యువతకు ఎన్నికల యాప్‌ల వినియోగం, అవినీతికి తావులేని ఓటుహక్కు వినియోగంపై చైతన్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డితో పాటు ఇతర జిల్లా నోడల్ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా ఆదిత్య


ఆదిత్య

దేవరకొండ : బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన పులిజాల ఆదిత్య నియమితులయ్యారు. మంగళవారం నల్లగొండలో బీజేవైఎంజిల్లా అధ్యక్షుడు ఐతరాజు సిద్ధు ఈ మేరకు ఆయనకు నియామకపత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆదిత్య తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లా కిష్టారెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలి


కిష్టారెడ్డి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

దేవరకొండ : దేవరకొండ మండలం పడ్మట్‌పల్లి గ్రామ సీపీఐ సీనియర్ నాయకుడు, అమరజీవి కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. పల్లా కిష్టారెడ్డి 39వ వర్ధంతిని మంగళవారం పడ్మట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ కిష్టారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, సర్పంచ్ కిన్నెర యాదయ్య, పల్లా రంగారెడ్డి, విజయేందర్‌రెడ్డి, గంగిడి రాంరెడ్డి, మాధవరెడ్డి, సంజీవరెడ్డి, పల్లె కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ కవాతు


కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

చింతపల్లి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు వెంకటంపేట, తిరుమలాపురం, నసర్లపలి, నెల్వలపల్లి, గడియగౌరారం, వర్కాల, వింజమూరు, కుర్మేడు, పోలేపల్లి రాంనగర్,మాల్ వెంకటేశ్వరనగర్ గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి సీఐ నవీన్, చింతపల్లి ఎస్ఐ సతీష్‌రెడ్డిలు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. మండలంలో ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడంతో పాటు పోలీసులు తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ

- ఐదో రోజు తొమ్మిది నామినేషన్లు
- మిర్యాలగూడలో ఆరు, సాగర్‌లో మూడు, దేవరకొండలో నిల్

మిర్యాలగూడ : మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి మంగళవారం ఆరుగురు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించినట్లు ఆర్డీఓ, ఆర్‌ఓ చెన్నయ్య తెలిపారు. విద్యార్థులు రాజకీయ పార్టీ నుంచి మనోజ్‌కుమార్, ధర్మసమాజ్ పార్టీ నుంచి తరి ఎల్లయ్య, స్వతంత్రఅభ్యర్థులుగా తండు అంజయ్య, జిల్లా రవి, సందీప్, పగడాల ఎల్లయ్యల నుంచి నామినేషన్లు స్వీకరించినట్లు ఆర్‌ఓ తెలిపారు.

సాగర్‌లో మూడు..

నిడమనూరు: నాగార్జునసాగర్ అసెంబ్లీ స్థానానికి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) అభ్యర్థిగా గుర్రంపోడు మండలం కొప్పోలుకు చెందిన మామిడి సైదయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా నిడమనూరు మండలం వేంపాడ్ గ్రామానికి చెందిన వూట విజయ్ కుమార్, అనుముల మండల కేంద్రానికి చెందిన చిట్టిపోలు సురేందర్ నామినేషన్లు దాఖలు చేశారని ఆయన వివరించారు.


నిడమనూరు : డీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న మామిడి సైదులు


స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేస్తున్న వూట విజయ్‌కుమార్, చిట్టిపోలు సురేందర్

దేవరకొండలో నిల్..

దేవరకొండ : దేవరకొండ అసెంబ్లీ స్థానానికి మంగళవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలు కాగా మొదటి రోజు4, సోమవారం 2 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా మంగళవారం మాత్రం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎన్నికల అధికారులు తెలిపారు. నామినేషన్ దాఖలుకు మరో రెండు రోజులు గడువు ఉండడంతో మంచి రోజు చూసుకొని అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసేందుకు ఇప్పటికే సిద్ధమయ్యారు.


మిర్యాలగూడ : ఆర్‌ఓ చెన్నయ్యకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న డీఎస్పీ అభ్యర్థి ఎల్లయ్య

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

- డీఎస్పీ వెంకటగిరి

త్రిపురారం : సాధారణ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సాదించామని, ఎన్నికలు ప్రశాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అన్నారు. మంగళవారం మండలంలోని మాటూర్ గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులకు, గ్రామస్తులకు ఎన్నికల నియమావళిపై నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా వ్యక్తులు బలవంతంగా ప్రలోభాలకు గురి చేయాలని చూసినా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలకు కొన్ని రోజులు ముందే మీ ఓటరు లిస్ట్‌లో ఓటరు తమ పేరును చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పంపరాదన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా సీఐ గాంధీ నాయక్, త్రిపురారం ఎస్ఐ వీర శేఖర్, స్థానిక సర్పంచ్ లలీత పాండు నాయక్, నర్సింహ గౌడ్ పాల్గొన్నారు.


త్రిపురారం : మాటూర్‌లో అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ వెంకటగిరి

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : యాదాద్రి భువనగిరి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అక్టోబరు 13, 14, 15వ తేదీల్లో నిర్వహించిన 9వ జోనల్ లెవల్ గేమ్స్‌లో మిర్యాలగూడ ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. అండర్ -14 విభాగం ఖో ఖోలో ప్రథమ స్థానం, చెస్‌లో ప్రథమ స్థానం, టెన్నికాయిట్‌లో ద్వితీయ స్థానం, అథ్లెటిక్స్ -200మీటర్ల ద్వితీయ స్థానం, 600మీటర్లలో ద్వితీయ స్థానం, 100మీటర్లల ద్వితీయ స్థానం, హైజంప్‌లో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీంద్రకుమార్ తెలిపారు. అదే విధంగా అండర్ -17 విభాగంలో బ్యాడ్మింటన్ ఖో ఖో, చెస్‌లో ప్రథమ స్థానం నిలవగా, కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారు. అథ్లెటిక్స్‌లో 5కిలో మీటర్ల విభాగంలో 1500, 800, 400 మీటర్లతో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. అండర్-19 విభాగంలో ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానం, కబడ్డీలో ద్వితీయ స్థానం, అథ్లెటిక్స్‌లో 1500మీటర్ల విభాగంలో ప్రథమ స్థానం, 800 మీటర్లలో ద్వితీయ, 400 మీటర్లలో ద్వితీయ స్థానంతో పాటు డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల పీఈటీ గురువయ్య తెలిపారు. ఆయా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల పీడీ లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ రాములు, రవి, రామారావు, శంకర్‌నాయక్, హెల్త్ సూపర్‌వైజర్ భిక్షం, నాగునాయక్, స్వప్న, జానకి, సృజన్‌కుమార్, రామలక్ష్మి, అనిల్‌కుమార్, జావిద్, సత్యనారాయణ, శేఖర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

బైండోవర్ అతిక్రమించిన వ్యక్తికి రూ. లక్ష జరిమానా


రౌడీ షీటర్‌కు జరిమానా పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన రౌడీషీటర్ ఇంజమూరి కొండల్ బైండోర్ వర్ అతిక్రమించడంతో అతడికి తహసీల్దార్ రూ.లక్ష జరిమానా విధించినట్లు సీఐ రాఘవేందర్ గౌడ్ మంగళవారం తెలిపారు. వివారల్లోకి .. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొద్ది రోజుల కిందట కొండల్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఇటీవల కొండల్ అదే కాలనీకి చెందిన సాయి అనే వ్యక్తిపై దాడి చేశాడు. దీంతో బాధితుడు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం సీఐ రాఘవేందర రౌడీషీటర్ కొండల్‌ను మంగళవారం తిరిగి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. గత బైండోవర్ అతిక్రమించినందుకు తహసీల్దార్ హరిబాబు కొండల్‌కు రూ.లక్ష జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నాడు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ రాఘవేందర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం బైండోవర్‌ను అతిక్రమిస్తే రూ.1 లక్ష రూపాయల నుంచి మూడు లక్షలు వరకు జరిమానా విధించడంతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎవరైనా రౌడీ కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం అందించాలని సూచించారు.

ముగిసిన రెండో విడత శిక్షణ


పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి శ్రీదేవి

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న పీఓ, ఏపీఓ, ఓపీఓల రెండో విడత శిక్షణ మంగళవారం ముగిసింది. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా ఎన్నికల విధి విధానాలను వివరిస్తూ పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. శిక్షణను జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీదేవి సందర్శించి విధుల్లో ఉండే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు విధానాన్ని తెలియజేస్తూ వారి సందేహాలను ఆమె నివృత్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాసులు, రేణకుంట్ల రాజశేఖర్, పీఓ, ఏపీఓ, ఓపీఓలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఎం నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

మిర్యాలగూడ : మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్, సీపీఎంలకు రాజీనామా చేసి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనావత్ వెంకటేశ్వర్లు, నాయకులు గడగోజు ఏడుకొండలు, మట్టపల్లి సైదులుయాదవ్, రంగారెడ్డి, పీసీకే.ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, వెంకన్న, భిక్షం, వెంకన్న, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, రవి పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సిద్ధార్థ

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు

హాలియా : అనుముల మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన వివిధ పార్టీ కార్యకర్తలు వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పనస వెంకటయ్య, నకిరేకంటి పెద్ద చంద్రయ్య, బూరుగు కోటయ్య, కొండ వెంకన్న, రామలింగయ్య, కోటేష్, శంకర్, వెంకటేశ్, రాజు, జానయ్య, పద్మయ్య, సైదులు, నరేష్, శంకరయ్యతో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి, లింగారెడ్డి, మాలే సత్యనారాయణరెడ్డి జాన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో కౌన్సిలర్ మోహన్‌రావు నివాసంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి జానారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్నాటిలింగారెడ్డి,తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి,బత్తుల వెంకటేశ్వర్లు (సుమో),శంకర్,బాలాజీనాయక్,నాగరాజు,ఉంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.


హాలియా : కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి జైవీర్‌రెడ్డి

పెద్దవూర: మండలంలోని నాయనివానికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు వాసికర్ల వినయ్‌రెడ్డి మంగళవారం తన సహచరులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై బాణసంచా కాల్చుతూ బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

హాలియా : తిరుమలగిరి మండలంలోని జాల్‌తండా గ్రామానికి చెందిన 20కుటుంబాలు మంగళవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి భగత్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి భగత్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, మండల యూత్ అధ్యక్షుడు జటావత్ రమేష్ నాయక్, సర్పంచ్ ధనావత్ దుప్లింగ్, సర్పంచ్ స్వామి నాయక్, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

పెద్దవూర: మండలంలోని పొట్టివానితండా, పులచర్ల గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థి భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి భగత్ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, వార్డుసభ్యులు రామారావు, అఖిల్, గోపి, హాతీరాం, శ్రీనివాస్, హన్మంతు, వేణు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, విజ, శివాజీ, వినోద్, రవి, రమేష్, బాలాజీనాయక్ పాల్గొన్నారు.


పెద్దవూర : బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి నోముల భగత్

బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్‌కు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడంతో పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు జానకి రాంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు సరిత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు చెల్లించాలి

నల్లగొండ టూటౌన్ : పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల మూడు డీఏలను ఎన్నికల కమిషనర్ అనుమతితో వెంటనే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన సంఘం మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, జెల్ల పుల్లయ్య, సుధాకర్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

త్రిపురారం : ఈ నెల 11న హైదరాబాద్‌లో శామీర్ పేటలోని ఎస్ఎస్ఆర్ పుష్ప గార్డెన్‌లో నిర్వహించనున్న గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని ప్రతీ గ్రామం నుంచి గిరిజన ప్రజాప్రతినిధులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలిండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలో 'మా తండాలో మా రాజ్యం- మా గూడెంలో మా పరిపాలన' నినాదంతో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్‌లు హాజరవుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా సీఎం కేసీఆర్ 4146 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లు పదిశాతం పెంచిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సమితి రాష్ట్ర ప్రెసిడెంట్ బాబురావు నాయక్, త్రిపురారం పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాంనాయక్, సుశీల్ నాయక్, మంగ్లా నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందు నాయక్, మంగ్లా నాయక్, మంగ్తా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండించాలి

మిర్యాలగూడ టౌన్ : పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని పౌర, ప్రజా సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బిసం రామయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. మంగళవారం ఈ దాడులకు నిరసన మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనా భూ భాగం నుంచి ఇజ్రాయెల్ సైనికులను వైదొలగించాలని, పాలస్తీనా ప్రజలపై నరమేధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. హంతక ప్రధాని బెంజిమన్ నేత న్యాహూ తక్షణమే రాజీనామా చేయాలని, పాలస్తీనా ప్రజలకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానం చేయాలని కోరారు. 1948 నుంచి అక్రమిత సైన్యాలతో పాలస్తీనా నిండి ఉందన్నారు. ప్రపంచమంతా వెల్లగొట్టిన జాతిని మానవత్వంతో దగ్గరకు తీసుకున్నందుకు పాలస్తీనాపై ఇజ్రాయెల్ మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. కేవలం ఆస్పత్రులు, అంబులెన్స్‌లను టార్గెట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హామీదద్దీన్, పౌర సంఘాల నాయకులు నారాయణరెడ్డి, సత్యనారాయణరావు, మౌజం హుస్సెన్, సాజిద్, కస్తూరి ప్రభాకర్, జ్వాల వెంకటేశ్వర్లు, కిరణ్మయి, ఉదయ్, ఖాజా, సుదర్శన్, హరి పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

బీజేపీకి పలువురి రాజీనామా

త్రిపురారం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువత మంగళవారం బీజేపీ కి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆ పారీటోల పన చేసిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, సరైన గుర్తింపు లేని వారి అనుచరులకు పదువులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో సైతం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు నాయకులు గౌరవం ఇవ్వడం లేదన్నారు. ఏ పార్టీలో చేరాలనేది సమష్టిగా నిర్ణయం తీసుకొని ముందుకుసాగుతామన్నారు. బీజేపీకి రాజీనామ చేసిన వారిలో పానుగోటి హరీశ్, కొటూరి వెంకటేశ్వర్లు, బొంత శంకర చెదురుపల్లి శ్రీనివాస్, మెరుగు మహేష్, రెమడాల రమేష్, చిట్టిమళ్ల మహేష్, జూపల్లి సాయి కుమార్, మామిడి మహేష్, హుస్సేన్, బోస్క నాగరాజు, సంపత్, రావుల శ్రీనివాస్, మేకల మధు, మొకరాల శ్రీను, గండికొట కోటేష్, పగడోజు సాయి కుమార్, దారమళ్ల శ్రీను, చిత్రం వెంకటేష్, అనుముల అర్జున్, బాలగొని సైదులు, పజ్జూరి అనీల్, పస్నూరి మహేష్ తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

'సాక్షి' స్పెల్‌బీకి విశేష స్పందన


మిర్యాలగూడ టౌన్ : వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు


లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో..

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని వర్డ్ అండ్ డీడ్ ప్రాథమిక పాఠశాల, లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 'సాక్షి' మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ బీ ప్రాథమిక పరీక్షకు విశేష స్పందన లభించింది. వర్డ్ అండ్ డీడ్ స్కూల్‌లో నాలుగు కేటగిరిలలో పరీక్షను నిర్వహించాగా 37 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్డ్ అండ్ డీడ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ కలీమ్ మాట్లాడుతూ ఈ పరీక్షతో విద్యార్థులు కొత్త కొత్త పదాలను అర్థవంతంగా నేర్చుకుని ఆ పదాలను స్పష్టంగా పలకడం, ఆంగ్లభాషపై నైపుణ్యాతను సాధించారని తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థులు ఎంతో దోహదపడిందన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, నస్రీన్, హబీబా తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..

సాక్షి గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ నిర్వహించిన స్పెల్‌బీ ప్రాథమిక పరీక్షకు 99మంది విద్యార్థులు హాజరయ్యారు. నాలుగు కేటగిరిలో ఈ పరీక్షను నిర్వహించారు. మొదటి కేటగిరిలో 27మంది, రెండో కేటగిరిలో 30మంది, మూడో కేటగిరిలో 42మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె కె జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్‌చంద్రలతో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కమ్యూనిస్టులను కించపరిచేవారికి బుద్ధి చెప్పాలి

మునుగోడు : అనునిత్యం పేద ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న కమ్యూనిస్టులను ఇతర పార్టీల నాయకులు కించపరుస్తున్నారని, ఆ నాయకులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి గెలిచిన అనంతరం విస్మరిస్తున్నాయన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టులు మద్దతు పలికిన అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలన్నారు. నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుల అడ్డా అని, కమ్యూనిస్టులను కించపరిచేలా మాట్లాడితే ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం, మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి ముత్యాలు, యాదయ్య, పాల్గొన్నారు.